# 13. ఇంటిలో రక్షణ

**ఇంటి లోపల మనం సురక్షితంగా ఉంటాము. కానీ అప్పుడప్పుడూ ఇంటిలో కూడా కొన్ని దుస్సంఘటనలు జరుగుతాయి. ఈ దుస్సంఘటనలు జరగకుండా మనము మన ఇల్లును సురక్షితంగా చేసుకోవచ్చు. మీ ఇంటిలో ప్రమాదాలను నివారించడానికి ఒక ప్రక్రియ అవసరం. మీ ఇంటిలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలుసుకోవాలి మరియు దుస్సంఘటనలు జరగకుండా చూసుకోవాలి.**

**ఉద్దేశ్యం**

- ఇంటిలో ఎలా సురక్షితంగా ఉండాలి అనే విషయం తెలుసుకోవడం
- దుస్సంఘటనలు జరిగినప్పుడు చేసే ప్రథమ చికిత్సకు తగిన సూచనలను ఇవ్వడం
- అసురక్షిత ప్రాంతాలను గుర్తించడం మరియు వాటిని సురక్షితం చేయడం

**ఆక్టివిటి–1 :** దుస్సంఘటన అనే పదమును తీసుకొని మైండ్ మ్యాప్ అనే ఆక్టివిటిని చేయించాలి.

**రండి చర్చిద్దాము :**

1. మీ ఇంటిలో మీ కుటుంబ సభ్యులకు ఎవరికైనా, ఎప్పుడైనా దుస్సంఘటనలు జరిగాయా?
2. ప్రమాదాలు జరిగినప్పుడు ప్రథమ చికిత్సను ఎలా చేస్తారు?
3. దుస్సంఘటనలను ఎలా నివారించవచ్చు?

**క్రింద ఇవ్వబడిన పేరాను పెద్దగా మరియు స్పష్టంగా చదవండి:**

మామూలుగా దుస్సంఘటనలు ఊహించకుండా మరియు అనుకోకుండా జరుగుతాయి. ఇంట్లో భద్రతా నియమాల నిర్లక్ష్యం కారణంగా క్షణాలలో దుస్సంఘటనలు జరుగుతాయి. ఇంటిలో కొన్ని అసురక్షిత ప్రాంతాలలో కూడా ప్రమాదాలు జరుగుతాయి. మంచి విషయం ఏమిటంటే, చాలా ప్రమాదాలను నివారించవచ్చు. ఇంటిలో ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయి అవి తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**ఆక్టివిటి–2 :** విద్యార్థులను రోల్‌ప్లే కోసం 3 లేదా 4 సమూహాలుగా విభజించి వారిని ఏదైనా ఒక దుస్సంఘటనపై ప్రదర్శన చేయమని చెప్పాలి. లేదా ఏదైనా దుస్సంఘటనకు సంబంధించిన వీడియోని చూపించండి.

**ఆక్టివిటీ-3 :** విద్యార్థులను ప్రథమ చికిత్స పెట్టెను సిద్ధం చేయమని చెప్పండి మరియు దాని యొక్క ప్రాముఖ్యతతో పాటు అది ఎలా ఉపయోగపడుతుందో చెప్పండి.

**ఆక్టివిటీ-4 :** విద్యార్థులకు కొన్ని ముఖ్యమైన మరియు ఉపయోగించే ఫోన్ నెంబర్ల సమాచారాన్ని ఇవ్వండి మరియు రాసుకోమని చెప్పండి. ఉదాహరణకు

1. పోలీస్ స్టేషన్ - 100

2. అగ్నిమాపక శాఖ - 101

3. అంబులెన్స్ - 108 / 102

**ఆక్టివిటీ-5:** విద్యార్థులను వారి ఇంటిలో ప్రమాదాలు సంభవించే ప్రాంతాలను గుర్తించమని చెప్పండి. దానితో పాటు అక్కడ ప్రమాదాలను తగ్గించడానికి మార్గాలపై చర్చించండి.

**ఆక్టివిటీ-6 :** విద్యార్థులతో క్రింద ఇచ్చిన అంశములపై బహిరంగ చర్చ జరపండి.

1. గ్యాస్ లీక్ కాకుండా ఎలా ఆపగలము?

2. క్రింద పడిపోకుండా నివారించడానికి ఏ జాగ్రత్తలు తీసుకోవాలి?

3. విద్యుత్ షాక్‌ను నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవచ్చు?

4. ఇంట్లో చిన్న పిల్లలుంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

**ఈ విషయం మీకు తెలుసా? :** ప్రథమ చికిత్స శిక్షణ అనేక ప్రదేశాలలో అందుబాటులో ఉంది. ప్రతి వ్యక్తి ప్రథమ చికిత్స ఇవ్వలేడు. తెలియని వ్యక్తి ప్రథమ చికిత్స ఇచ్చిన ప్రాథమిక సహాయం హానికరంగా మారవచ్చు. అందువలన ప్రాథమిక మద్దతు పరిజ్ఞానము ఉన్న వ్యక్తి ద్వారానే తీసుకోవాలి.

**కఠిన పదాలు :** ఊహించని, అత్యవసర, దుస్సంఘటన, భద్రత, ప్రాథమిక, పరిహారము, లీక్, జాగ్రత్తలు